విద్యుదాఘతంతో మహిళ మృతి

తాండూర్, డిసెంబర్ 7 : విద్యుదాఘతంతో మహిళ మృతి చెందిన ఘటన తాండూర్ మండలం మాదారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సౌజన్య తెలిపిన వివరాల ప్రకారం మాదారం టౌన్‌షిప్‌కు చెందిన పుల్గం తిరుపతి, సుమలత (37)లు దంపతులు డెయిరీ ఫాం నిర్వహిస్తున్నారు. ఇంటి వద్ద ఇనుప తీగపై బట్టలు ఆరేస్తుండగా ఆ తీగకు విద్యుత్‌తీగ తగలడంతో విద్యుదాఘాతానికి గురైంది. ఆమె చేతులు పూర్తిగా కాలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సుమలత అక్కడ్కి క్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సౌజన్య తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

బెజ్జూర్, డిసెంబర్ 7 : మండలంలోని ఎల్కపల్లిలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్‌కుమార్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం రాత్రి ఎల్కపల్లిలో సోదాలు నిర్వహించగా ఒకరి ఇంట్లో ఈ బియ్యం ఉండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఎమ్మెల్యే పాయింట్‌కు తరలించి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నాగదేవుడి విగ్రహ ప్రతిష్ఠ

శ్రీరాంపూర్, డిసెంబర్ 7 : శ్రీరాంపూర్ ఆర్కే 8కాలనీలోని సాయిబాబా ఆలయంలో శనివారం నాగదేవుడి విగహాన్ని ప్రతిష్ఠించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యదర్శి ముక్త రవి, వేద పండితుడు గోవర్ధన వెంకటరమణాచార్యులు, కౌన్సిలర్ పూదరి కుమార్, సభ్యులు సతీశ్, మహేందర్, సూర మోహన్‌రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాలాజీ ఆలయం తనిఖీ

రెబ్బెన, డిసెంబర్ 7: రెబ్బెన మండలం గంగాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం దేవాదాయధర్మదాయశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు, అన్నదానం తదితర అంశాలపై ఆరా తీశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

CHANGE OF NAME

★I, PARSHA MALLESH YADAV, S/o. Parsha Rajanna Yadav, R/o. H.No. 3-397, Subash Road, ACC, Mancherial District, Telangana State. I have Changed My Name from PARISHA MALLESH YADAV, S/o. Parisha Rajanna Yadav to PARSHA MALLESH YADAV, S/o. Parsha Rajanna Yadav.
NT-338974

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కేసీఆర్‌ను కలిసిన నస్పూర్ బీఆర్ఎస్ యూత్ లీడర్

కేసీఆర్‌తో కాటం రాజు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 7: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌ను నస్పూర్ పట్టణ యూత్ విభాగం అధ్యక్షుడు కాటం రాజు కలిశారు. శనివారం తన పుట్టినరోజు సందర్భంగా ఆయన ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను మర్వాదపూర్వకంగా కలిసి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కాటం రాజు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్‌ను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌కు ఇంగితజ్ఞానం లేదు

-మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 7: వెలమ కులస్తులను ఉద్దేశించి షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడాడని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు శనివారం విమర్శించారు. అతనికి ప్రజాస్వామ్య విలువలు తెలియవని, మానవత్వం లేని మనిషిలాగా మాట్లాడాడని అన్నారు. ఎమ్మెల్యే అన్న అహంకారంతో విర్రవీగుతున్నాడని, కుల మత రాగ ద్వేషాలకు అతీతంగా పనిచేయాల్సిన వ్యక్తి ఇలా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. వెలమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఎన్నో ఉద్యమాల్లో పాలు పంచుకున్నారని, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకున్నారని, ఇవేమీ తెలియకుండా దురుద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలతో ఆయన ఎమ్మెల్యే పదవిలో కొనసాగడానికి ఎంతమాత్రం అర్హుడు కాదన్నారు. తక్షణమే షాద్‌నగర్ ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్థాయి మరిచి మాట్లాడిన ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు.

ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 7: టీజీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ప్రయాణికులకు ఈ నెల 31 వరకు చార్జీల్లో 10 శాతం రాయితీని కల్పించినట్లు మంచిర్యాల డిపో మేనేజర్ ఎస్ జనార్దన్ తెలిపారు.

పడిపూజకు ఏర్పాట్లు పూర్తి

శ్రీరాంపూర్, డిసెంబర్ 7 : శ్రీరాంపూర్ కాలనీలో ప్రగతి స్టేడియంలో ఈ నెల 8న ఆదివారం జిల్లా స్థాయి అయ్యప్ప స్వాముల మహా సంగమం, మండల మహా పడి పూజను పురస్కరించుకొని శనివారం శ్రీరాంపూర్ కాలనీలో అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన నిర్వహించారు. ఈ నెల 8న ఆదివారం శ్రీరాంపూర్‌కాలనీ ప్రగతి స్టేడియంలో కేరళకు చెందిన శ్రీ సంజీవ నంభూద్రి గురుస్వామిచే జిల్లా స్థాయిలో అయ్యప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏబీఏపీ శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్రస్వామి, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్, ప్రధాన కార్యదర్శి బాస్కరి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష

లక్షెట్టిపేట, డిసెంబర్ 7 : లక్షెట్టిపేట పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సంజయ్ నంబూద్రి, గడ్డం భాస్కర్, మైలారపు శ్రీనివాస్‌తో పాటు మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ షాహెద్ ఆలీ, ముస్లిం నాయకులు నవాబ్‌ఖాన్, జమీర్, ఇలియాస్, సుమారు వంద మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

జిల్లాకు మూడు 108 అంబులెన్స్‌లు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 7: మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్, తాండూర్, భీమారం మండలాలకు మూడు 108 అంబులెన్స్ సర్వీసులను కేటాయించినట్లు డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ తెలిపారు. 102 అమ్మఒడి అంబులెన్స్‌లకు సంబంధించి మూడింటిని జిల్లాకు కేటాయించగా వాటిని హాజీపూర్, దండేపల్లి మండలాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు.

గూడెంలో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

దండేపల్లి, డిసెంబర్ 7 : దండేపల్లి మండలంలోని గూడెం అయ్యప్ప ఆలయంలో శనివారం గూడెం గుట్ట సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా హోమం, కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు, వేదపండితులున్నారు.

పీఆర్టీయూ అధ్యక్ష పదవికి రాజీనామా

నస్పూర్, డిసెంబర్ 7 : పీఆర్‌టీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఇన్నా రెడ్డి తన అధ్యక్ష పదవీకి , ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 9 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఉపాధ్యాయుల పింఛన్, తదితర విషయాల్లో సంఘం విఫలమైందని, ఇందుకు నిరసనగా రాజీనామా చేసినట్లు ఆయన శనివారం తెలిపారు.

బెల్టుషాపులను తొలగించాలి

కన్నెపల్లి, డిసెంబర్ 7 : గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టుషాపులు ఉన్నాయని, వీటిని ఎక్సైజ్ అధికారులు తొలగించాలని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మనోహర్ శనివారం డిమాండ్ చేశారు. బెల్టుషాపులతో యువత మద్యానికి బానిసవుతున్నారన్నారు.

బూటకపు ఎన్‌కౌంటర్లను అరికట్టాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 7 : ఎన్నికలకు ముందు మావోయిస్టులను కీర్తించిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బూటకపు ఎన్‌కౌంటర్ల పేరిట విచ్చలవిడిగా హత్యలకు పూనుకుంటున్నారని (యూసీసీఆర్ఎంఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల మహేందర్ విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నం శంకర్, మొగిలి తదితరులున్నారు.

వేతనాలు పెంచకుంటే 'చలో ప్రజాభవన్' చేపడుతాం

శ్రీరాంపూర్, డిసెంబర్ 7 : ఈ నెల 9లోగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచకుంటే ఈ నెల 10న చలో హైదరాబాద్, ప్రజా భవన్ కార్యక్రమం చేపడుతామని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఓసీపీపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, సన్నీ, సమ్మన్న, సంపత్ పాల్గొన్నారు.

ఓరియంట్, ఫారెస్ట్ అధికారులపై ఆదివాసీల ఆగ్రహం

కాసిపేట, డిసెంబర్ 7 : కాసిపేట మండలంలోని రొట్టెపల్లి శివారులోని భూములను పరిశీలించేందుకు వచ్చిన ఫారెస్ట్ ఉన్నతాధికారులను, ఓరియంట్ కంపెనీ అధికారులను స్థానిక ఆదివాసీ గిరిజనులు అడ్డుకున్నారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఫారెస్ట్ రీజినల్ అధికారి(ఐఎఫ్ఎస్) త్రినాథ్, డీఎఫ్‌వో శివ్ అశీష్ కుమార్, పలువురు ఫారెస్ట్ అధికారులు, ఓరియంట్ సిమెంట్ అధికారులు రొట్టెపల్లి శివారులోని గుట్ట ప్రాంతంలోని భూములను పరిశీలించేందుకు రావడంతో అధికారులను అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఓరియంట్ సిమెంట్ కంపెనీ కోసం అటవీ శాఖకు భూములను ఇవ్వడాన్ని వెంటనే నిలిపి వేయాలని ఆదివాసీ గిరిజనులు డిమాండ్ చేశారు. నాలుగో ప్లాంట్ ఏర్పాటు కోసం గట్రావ్‌పల్లి ప్రాంతంలోని అటవీ శాఖకు చెందిన భూమిని తీసుకున్నారని, ఆ భూమికి బదులుగా ఇచ్చేందుకు కంపెనీకి ఎలాంటి సంబంధం లేని ప్రాంతమైన రొట్టెపల్లిలోని గుట్ట ప్రాంత భూములను దొంగ చాటున ఏజన్సీ ప్రాంత హక్కులను కాలరాస్తూ గ్రామ సభలు లేకుండా అటవీ శాఖకు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. గుట్ట ప్రాంతంలో వేసిన హద్దు రాళ్లను తొలగిస్తున్నామని, అధికారుల ముందే ఖనీలను తొలగించారు. దీంతో భూములను చూసి అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు. ఫారెస్ట్ ఉన్నతాధికారులకు ఆదివాసీ గిరిజనులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం యువజన సంఘం అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, సుర్పం రామకృష్ణ, కోవ గణపతి, కోవ వినోద్, ఆత్రం కళావతి, టేకం శ్రీనివాస్, అల్క పెద్దులు, చిక్రం రాందాస్, ఆత్రం నాగరాజు, ఆత్రం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో అపరిశుభ్రతతోనే రోగాలు

• రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారు కొండ వెంకటేశ్

వాంకిడి,డిసెంబర్ 7: గురుకుల ఆశ్రమ సంక్షేమ వసతి గృహాల్లో అశుభ్రతతోనే విద్యార్థులకు అనేక రోగాలకు గురవుతున్నారని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్.చారు కొండ వెంకటేశ్ అభిప్రాయ పడ్డారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఆశ్రమ పాఠశాలలో పరిసరాలతో పాటు వంటగది. స్టాక్ రూంలను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం అందించే సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలపై ఆరా తీస్తూ ఫుడ్ పాయిజన్ సంఘటనా వివరాలను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో సౌకర్యాల కల్పన నిర్లక్ష్యం వద్దని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా న్నానపు గదులు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు కల్పించడంతో పాటు మెస్‌రూం బాగా లేదని, దాన్ని మార్చాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీటీడీవో రమాదేవి, ఆర్డీవో లోకేశ్వర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి ఈడీ సంజి వన్, డీఈవో, ఎంఈవో,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆరాతీస్తున్న డాక్టర్.చారు కొండ వెంకటేశ్

ఫుడ్ పాయిజన్‌తో కాదు..అనారోగ్యంతోనే శైలజ మృతి చెందింది..

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 7: వాంకిడి అశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి కారణం ఫుడ్‌పాయిజన్ కాదని, అనారోగ్యమేనని రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్వర్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన జిల్లాలోని వివిధ యాజమాన్యాల పరిధిలో గల పాఠశాలలను సందర్శించారు అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో విద్యావ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని శైలజ ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందలేదని ఆమె అంతకు ముందే అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని ఈ క్రమంలో ఆర్ఎంపీ వద్ద వైద్యం తీసుకుందని దీంతో ఆరోగ్యం మరింత క్షీణించిందని తెలిపారు. జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలో గల పాఠశాలలను సందర్శించడం జరిగిందని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతుల కల్పన అంశాలపై రాష్ట్రమంతా పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యం, చదువుపై నిర్లక్ష్యం చేసే అధికారులు, ఉపాధ్యాయులపై చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఫలితాలు సాధించాలి

ఆసిఫాబాద్ టౌన్,డిసెంబర్ 7: గిరిజన గురుకులంలో 10వ ఇంటర్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని గురుకులం అడ్మిన్ అసిస్టెంట్ సెక్రటరీ రాజాబాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భద్రయ్య,వైస్ ప్రిన్సిపాల్ సుజాత,జే పి పి ఓంకార్ కృష్ణ,ఉపాధ్యాయులు విద్యార్థులను పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జన్నారం, డిసెంబర్ 7 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చట్టాలపై అవగహన పెంచుకోవాలని లక్షెట్టిపేట సివిల్ కోర్టు జడ్జి మహ్మద్ అసదుల్లా షరిఫ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొపుల కిరణ్, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఏఐఏ సత్యం, రాఘవేంద్ర విద్యా సంస్థల యజమాని మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్

జైపూర్ /భీమారం/కోటపల్లి, డిసెంబర్ 7: ఇందారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి తనిఖీ చేశారు. పరిశుభ్రత, భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఈవో యాదయ్య తదితరులున్నారు. భీమారం లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలను తనిఖీ చేసి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చైర్మన్‌కు కోటపల్లి మోడల్ స్కూల్ హెచ్‌బీటీలు వినతి పత్రం సమర్పించారు. కోటపల్లి మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలను విద్యాశాఖ చైర్మన్ తనిఖీ చేశారు.

ఎమ్మెల్యే వినోద్ రాజీనామా చేయాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 7 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు స్థానికంగా ఉంటానని హామీ ఇచ్చి మాట తప్పిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ నాయకులు పట్టి వెంకటకృష్ణ డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ శ్రేణులు నిరసన తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ తీశారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బీజేవైఎం బొలిశెట్టి అశ్విన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్‌కుమార్, తదితరులున్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 7 : తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి గుమాస అశోక్, అబ్బోజీ రమణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో చల్లూరి దేవదాస్ అధ్యక్షతన నిర్వహించిన ఏరియా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏరియా కమిటీ సభ్యులు దాగం రాజారాం, చల్లూరి దేవదాస్, దాగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మందమర్రి రూరల్, డిసెంబర్ 7: మందమర్రి మండలంలోని పొన్నారంలో మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఒక కోటి యాభై ఏడు లక్షల ఈజీఎస్ నిధులతో రోడ్లు, సైడ్ వాల్ నిర్మాణానికి పనులను ప్రారంభించారు. అనంతరం పలువురు 'జై కేసీఆర్' అంటూ నినాదించడంతో అందరూ ఒక్కసారిగా నవ్వుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, నాయకులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

చెన్నూర్, డిసెంబర్ 7: రామగుండం లయన్స్ క్లబ్ వారు సమాజానికి పలు సేవలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. చెన్నూర్‌లోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 7: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలీవాడకు చెందిన ఎలక్ట్రీషియన్ కనవేణి శ్రీనివాస్ (38) శనివారం అనారోగ్యంతో మనస్తాపానికి గురై రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని మంచిర్యాల జీఆర్‌పీ ఎస్ఐ మహేందర్ తెలిపారు. శనివారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య పుష్పలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శైలజ మరణం దురదృష్టకరం : ఐటీడీఏ పీవో

వాంకిడి,డిసెంబర్ 7: జిల్లాలోని వాంకిడి మండలంలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని శైలజ మరణం దురదృష్టకరమని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా శనివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. వాంకిడి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అస్వస్థతకు గురి అయిన విద్యార్థులకు ఆసిఫాబాద్, మంచిర్యాల, హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ దవాఖానలో చికిత్స అందించామని, ఇందుకు రూ.28 లక్షలను ఐటీడీఏ ఖర్చు చేసిందని తెలిపారు. విద్యార్థిని శైలజ చికిత్సకు మంచిర్యాలలో రూ.3 లక్షలు, హైదరాబాద్‌లో రూ.10 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. శైలజ అంత్యక్రియల సమయంలో రూ.లక్ష కుటుంబ సభ్యులకు అందిచినట్లు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో శైలజ కుటుంబా నికి ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ఉద్యోగం, రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.

పైపులైన్‌పైనే బోర్‌వెల్..తాగునీరు వృథా

మిషన్ భగీరథ పైప్‌లైన్ పగలడంతో వృథాగా నీరు

కాసిపేట, డిసెంబర్ 7 : కాసిపేట మండలంలోని గట్రావ్‌పల్లిలోని ఇప్పలగూడలో దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో చేతి పంపు కోసం మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్‌పైనే బోర్‌వెల్ వేయడంతో 225 మెయిన్ లైన్ పైపులు ధ్వంసమయ్యాయి. బోర్‌వేసే టప్పుడు స్థానికులు చెప్పినప్పటికీ బోర్ వేసే నిర్వాహకులు పట్టించుకోకుండా మెయిన్ పైపులైన్‌పైనే బోర్ వేశారు. పైపులైన్ పగిలి నీరు వృథాగా పోయింది. తాత్కాలికంగా నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో దేవాపూర్ ప్రాంతానికి నీటి సరఫరా నిలిచి ఇబ్బందిగామారింది. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రధాన మెయిన్ పైపులైన్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

పశువుల మందపై పెద్దపులి దాడి

వేమనపల్లి, డిసెంబర్ 7 : ఒడ్డుగూడెం అటవీ సెక్షన్ పరిధిలో శనివారం ఆవుల మందపై పెద్దపులి దాడి చేసింది. కుష్టపల్లి ఎఫ్ఆర్వో దయాకర్ వివరాల ప్రకారం.. సుంపుటం గ్రామానికి చెందిన పశువుల కాపరి ఆవుల మందును తోలుకొని ఒడ్డుగూడెం అటవీ ప్రాంతానికి వెళ్లాడు. ఒక్కసారిగా పెద్దపులి దాడి చేసింది. ఓ ఆవు గాయపడింది. అది నేరుగా యాజమాని కుబిడె హనుమాయ్య ఇంటికి చేరింది. యాజమాని, గ్రామస్తులు సమాచారం మేరకు డిప్యూటీ ఫారెస్టు రేంజ్ అధికారి రూపేశ్, ఒడ్డు గూడెం సెక్షన్ అధికారి బేగ్ అటవీ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పులి పాదముద్రలు గుర్తించారు.

చిరుత దాడిలో ఆవు మృతి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 7 : బాబాపూర్ గ్రామానికి చెందిన బానోత్ రాములకు చెందిన పశువులు మేత కోసం గంటలగూడెం అటవీ ప్రాంతానికి వెళ్లగా, ఒక్కసారిగా చిరుత దాడి చేసి ఓ ఆవును చంపేసింది. జోడెఘాట్ రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్, సెక్షన్ అధికారులు మహేందర్, చంద్రకాంత్, బీట్ అధికారులు సాదీక్, స్వప్న, మారుతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిరుత పులిగా నిర్ధారించారు. బాధితుడికి రూ. 5 వేలు అందజేశారు.

కెరమెరి రేంజ్‌లో భయం భయం

కెరమెరి, డిసెంబర్ 7 : కెరమెరి రేంజ్‌లో అడవి జంతువుల సంచారంతో స్థానికులు భయం భయంగా గడుపుతున్నారు. బాబేఝరి అడవుల నుంచి పార్డ(ధనోర) అడవుల వైపు చిరుత పులి వెళ్తుండగా చూశామని రైతులు సమాచారమివ్వడంతో కెరమెరి ఎఫ్ఆర్వో మజారొద్దీన్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఝరిలోని ఓ పత్తి చేనులో పాదముద్రలను పరిశీలించారు. అవి చిరుత, పులి పాదముద్రలు కావన్నారు.

పులుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

వాంకిడి,డిసెంబర్ 7 : పులుల సంరక్షణపై శ్రద్ధ పెట్టాలని పీసీసీఎఫ్ రాకేశ్ మోహన్ అన్నారు. శనివారం గోయగాం సరిహద్దు ప్రాంతంలోని ఎకో బ్రిడ్జిని పీసీసీఎఫ్ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలు సింగ్ మేరు, డీఎఫ్‌వో నీరజ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఇటీవల ఎకో బ్రిడ్జిపై నుంచి పులి వెళ్లిన నేపథ్యంలో దాని అడుగ